# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 16 నవంబర్ 2024

Digital Edition




## హరీశ్, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీలో చేరికలపై టీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయన్నారు. తమ పార్టీలో చేరేందుకు చాలామంది ఎమ్మెల్యేలు ఆసక్తితో తమకు అర్జీలు పెట్టుకున్నారని కానీ తామే తుది నిర్ణయం తీసుకోవడంలో సమాలోచనలు చేస్తున్నామని చెప్పారు.ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు, కేటీఆర్‌కు పొసగడం లేదనే సమాచారం తమకు ఉందని, రాబోయే రోజుల్లో ఈ ఇద్దరు ఒకే పార్టీలో ఉండరని జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జీరో స్థానాలు సాధించాక ఇక ఆ పార్టీ మనుగడ సాధిస్తుందని తాను అనుకోవడం లేదన్నారు.వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ కనుమరుగై రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీనే ఉంటాయన్నారు. బీఆర్ఎస్ బీజేపీలో మెర్జ్ కావడమో? మెజార్టీ బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో కలవడమో జరుగుతుందన్నారు. కేసీఆర్ ఎవరి ఒత్తిడితో బయటకు రావడం లేదని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. కేటీఆర్ తన రాజకీయాల కోసం ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను నిర్బంధించారని సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు చేరిన చోట్లలో కొత్త, పాత నేతల మధ్య కొంత ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమేనని, వాటిని సెట్ రైట్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని మహేశ్ గౌడ్ తెలిపారు. కొత్త ఎమ్మెల్యేలు పార్టీలోకి వచ్చి చేరినా పార్టీలో పదవులు, ప్రయార్టీ పాత కాంగ్రెస్ నేతలకే ఉంటుందన్నారు.కొత్త ఎమ్మెల్యేల అనుచరులు పదవుల కోసం కొంచెం ఆగాలని సూచించారు. మంత్రివర్గ విస్తరణపై సంప్రదింపులుపూర్తయ్యాయన్నారు. రేపటి నుంచి జిల్లాల్లో తాను పర్యటించబోతున్నానని, కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని ప్రకటించారు.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు



ప్రజా గొంతుక డెస్క్ నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా%%% రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళ్లు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# ఈరోజు కొడంగల్ రేపు తెలంగాణ తిరగబడతాది



ప్రజా గొంతుక డెస్క్ తాము అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డిని ఏం చేయాలో తమకు తెలుసని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కొడంగల్ తిరగబడ్డది... రేపు తెలంగాణ తిరగబడుతుందని వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. లగచర్ల ఘటనలో అరెస్టై సంగారెడ్డి జైల్లో ఉన్న వారితో ములాఖత్ అనంతరం ఆయన జైలు బయట మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డ ఆరోపించారు. తిరుపతిరెడ్డి ఫోన్లో ఆదేశాలిస్తుంటే... అధికారులు పాటిస్తున్నారన్నారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందులా మారారని మండిపడ్డారు. గతంలో ఫార్మా కంపెనీలను విమర్శించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఫార్మా కంపెనీలు కావాలని చెప్పడమే కాకుండా వేలాది ఎకరాలు కావాలంటున్నారని మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు.ఐటీఐ విద్యార్థిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కలెక్టర్ లగచర్లకు వచ్చినప్పుడు ఆందోళనలో పాల్గొన్నవారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని తెలిపారు. లగచర్ల ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారన్నారు. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. ఈ ఘటనకు సీఎం కావాలనే రాజకీయ రంగు పులిమారన్నారు.ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.



## అయ్యప్ప భక్తులకు శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. శబరిమల క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ 8 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ నెల 22, 29 తేదీల్లోమౌలాలి(హైదరాబాద్)-కొల్లాం, ఈనెల 24, డిసెంబర్ 1వ తేదీల్లో కొల్లాం-మౌలాలి, నవంబర్ 18, 25 తేదీల్లో మచిలీపట్నం-కొల్లాం, నవంబర్ 20, 27 తేదీల్లో కొల్లాం- మచిలీపట్నం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే పేర్కొంది. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

## గాడిద పాలు పేరుతో రూ. 100 కోట్ల మోసం..



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. గాడిద పాల ఉత్పత్తి పేరిట తమిళనాడుకు చెందిన డ్యాంకీ ప్యాలెస్ సంస్థ రూ. 100 కోట్ల మోసానికి పాల్పడింది. లీటర్ గాడిద పాలు రూ. 1600 లకు కొనుగోలు చేస్తామంటూ దక్షిణ భారతంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రైతులను నమ్మించింది.అందుకు వారితో ఒప్పందం సైతం కుదుర్చుకుంది. ఆ క్రమంలో ఒక్కొ గాడిదను వారికి రూ. లక్షన్నరకు విక్రయించింది. ఒప్పందం ప్రకారం తొలి మూడు నెలలు రైతులకు సక్రమంగా సంస్థ నగదు చెల్లించింది. ఆ తర్వాత వారికి నగదు చెల్లింపులు నిలిపివేసింది. దీంతో సంస్థ యాజమాన్యాన్ని రైతులు నిలదీశారు.దాంతో వారికి చెక్కులను అందజేసింది. అవి సైతం బౌన్స్ అయ్యాయి. తాము మోసపోయామని రైతులు భావించారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన బాధితులు శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమను న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. గత 18 నెలలుగా తమకు నగదు చెల్లించడం లేదని వారు తెలిపారు.ఇటీవల కాలంలో గాడిద పాలు విక్రయం బాగా పెరిగింది. వీటికి మంచి డిమాండ్ ఉంది. ఎందుకంటే ఆవు పాలు, గేదె పాలు కంటే గాడిద పాలు శ్రేష్టమైనవని ఓ ప్రచారం అయితే జరుగుతుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలకు సైతం ఈ గాడిద పాలు చెక్ పెడుతుందని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు. అలాగే ఈ గాడిద పాల ధర అధికంగా ఉంటుందని సమాచారం.అయితే ఆరోగ్య దృష్ట్యా ఈ పాల వినియోగం అధికంగా ఉంది. దీంతో భారీగా లాభాలు ఆర్జించ వచ్చంటూ..రైతులను డాంకీ ప్యాలెస్ సంస్థ ఆశ చూపింది.

## ప్రజల్లోకి ప్రజాపాలన విజయోత్సవాలు

ప్రజా గొంతుక డెస్క్ ప్రజాపాలన-విజయోత్సవాల్లో ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను శాఖల వారీగా, విభాగాల వారీగా ప్రజలకు వివరించాలని సీఎం అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన-విజయోత్సవాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబరు 9వ తేదీ వరకు ప్రజాపరిపాలన విజయోత్సవాలపై ప్రభుత్వం చేపట్టనున్న" కార్యక్రమాలను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువజన సాధికారతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్ బండ్, సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లోవిజయోత్సవ వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.



# మంచి మనసున్న పుణ్యదంపతులు..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 15




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా నివాసులు.జాన్సి సంతోష్ యొక్క పెళ్లి రోజు సందర్భంగా.. అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయం.. లోని పిల్లలకు.. స్వీట్స్. పండ్లు..మరియు 25"కేజీల బియ్యం అందించినారు.. మీకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు. సదా మీ సేవలో మీ.. మేదరి పరంధ కిరణ్ కుమార్.

# మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు

**ప్రజా గుంతకల్ న్యూస్ / వరంగల్ జిల్లా/ప్రతినిధి:**



నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల (46) అలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ గారి ఎదుట గురువారం లొంగిపోయారు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల అలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్‌వార్ దళానికి సానుభూతిపరుడిగా పనిచేయడంతో పాటు, అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియస్ ఆనంద్, దగ్గరి బంధువు కొడి వెంకన్న అలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్‌గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్దాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎం.ఎల్) పీపుల్స్‌వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళింది. అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళం పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్‌ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురేందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఎదుట లొంగిపోయినాడు. కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారధ్యంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్‌లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్‌గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజినల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్‌తో వివాహమయింది. వైద్య చికిత్స కోసం మరో దళ సభ్యురాలితో కల్సి భూపాల్‌పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్‌పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదల్కైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్‌వార్ గ్రూప్‌తో సంబంధాలు కొనసాగిస్తూ అజ్ఞాతంలోకి వెళ్ళి మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్, చేర్యాల, మహారాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. 2007లో మణుగూరు దళకమాండర్‌గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి,మరోమారు పార్టీ అధిస్టానం ఆదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మెబ్కెల్ పోలిటికల్ స్కూల్ బాద్యురాలిగా పనిచేసి 2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొడిమంజుల బాధ్యతలు చేపట్టింది. **కొడి మంజుల పాల్పడిన నేరాలు:** కొడిమంజల తెలంగాణ, ఛత్తీస్‌గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో నిందితురాలు. ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్బా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కల్సి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల, నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలు. 2021 సంవత్సరంలో కొవిడ్‌కు గురైవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యలు కారణంగా ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం, అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కొడిమంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు.

## ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి: పవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు ఈ రోజు ఉదయం బ్రాహ్మీ ముహూర్తంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివుని సేవలో తరించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి గారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంత్రి సురేఖ అర్చకుల వేదమంత్రాల నడుమ రామలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, భస్మాభిషేకం నిర్వహించారు. మహాశివునికి స్వహస్తాలతో హారతినిచ్చారు. దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మంత్రి సురేఖ గారిని శాలువాతో సత్కరించారు. రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విశిష్టతను నిర్వాహకులు మంత్రి సురేఖ గారికి వివరించారు. దేవాలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ తరఫున తనవంతు సహకారం అందిస్తామని మంత్రి సురేఖ నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

## శ్రీ బగలాముఖి శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 15:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ బగలాముఖి అమ్మవారికి ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన పూజారి శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ పంచామృతలతో,అభిషేకాలు అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రంగు రంగుల పూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. వందలాది సంఖ్యల్లో భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యందళారులకుఅమ్మిరైతులు మోసపోవద్దు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 15 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,అల్లిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ ఛైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ సీఈఓ మధు యాదవ్, పాక్స్ డైరెక్టర్లు, మండల్ సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 15 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామ సమీపంలోని గల చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి శుక్రవారం పురస్కరించుకొని స్వయంభుగా వెలసిన శ్రీ సహకారాంజనేయ స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తగ్గుముఖం పట్టిన బంగారం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగిన బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఈ మధ్య కాలంలో గోల్డ్ ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. ఈ రోజు గోల్డ్ ధరలు భారీగా తగ్గాయి. ప్రధాన నగరాలైన హైద్రాబాద్, విజయవాడలో నిన్నటి ధరల మీద పోల్చుకుంటే 22 క్యారెట్ల బంగారం ధర పై రూ.1100 కు పెరిగి రూ.69,350 ఉండగా.. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర పై రూ.1200 కు పెరిగి రూ.75,650 గా ఉంది. వెండి ధరలు కిలో రూ. 99,000 గా ఉంది.

నేటి బంగారం ధర హైదరబాద్లో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర – రూ.69,350
24 క్యారెట్ల బంగారం ధర – రూ.75,650
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర %–% రూ.69,350
24 క్యారెట్ల బంగారం ధర %–% రూ.75,650

## నాల్గు మండలాల్లో వ్యవసాయ సహకార సంఘాలుమంజూరు



ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కల్వకుర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మంజూరు చేయడం పట్ల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ మండలంలోని కడ్తాల్, అమనగల్ మండలం ముద్విన్,మాడుగుల మండలం ఇర్విన్, తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, వాటిని త్వరలోనే అద్దె భవనాలలో ఏర్పాటు చేయనుందని యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నాలుగు పిఏసిఎస్ ల మంజూరు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి వల్లనే సాధ్యమైందని, ఈ సహకార సంఘాల ఏర్పాటు రైతన్నలకు ఎంతో మేలు చేస్తుందని వెంకటేశ్వర్లు గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. పిఏసిఎస్ లను మంజూరు చేయించిన చేయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఛైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర క్యాబ్ వైస్ ఛైర్మన్ కొత్త కురుమ సత్తయ్య గార్లకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## దంతాన్ పల్లిలో నీటి సమస్యను తీర్చిన చింతల వెంకట్రాంరెడ్డి.



శివంపేట ప్రజా గుంతక న్యూస్, నవంబర్ 15 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతన్ పల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి సమస్య ఉందని చెప్పడంతో గ్రామ ప్రజల మాట కొరకు తన సొంత నిధులతో అక్షరాల 30,000 వేల రూపాయలతో సింగల్ పేస్ బోరు,మోటర్, షటర్, కేబుల్, పైప్ గ్రామస్తులు ద్వారా గ్రామానికి పంపించి నీటి సమస్య తీర్చిన ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ ఛైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డికి గ్రామస్తులు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాక్స్ వైస్ చెర్మన్ వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు గ్రామ యువత, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి:







ఈరోజు పర్వతగిరి మండల పరిధిలోని సోమారం గుంటూరుపల్లి పల్లె గ్రామానికి చెందిన చౌడ రాఘవులు గారి అన్న చౌద లక్ష్మి నారాయణ గారు అనారోగ్యంతో మరణించగా నేడు ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం రోళ్ళకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి సత్తయ్య గౌడ్ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు...అనంతరం కల్లెడ గ్రామానికి చెందిన చెనమాల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......

# సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు

ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని లబ్దిదారుల వద్దకు చెక్కుల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. శుక్రవారం రోజున కాజిపేట తహసీల్దార్ కార్యాలయంలో కాజిపేట మండలానికి సంబదించిన (31,47,48,61,62,63 డివిజన్ లు )48మంది లబ్ధిదారులకు రూ.4805568/-ల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలి, మామిండ్ల రాజు మాజీ కార్పొరేటర్లు అబూ బకర్, సుంచు అశోక్,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్, అసగర్, రమేష్,మహిళా అధ్యక్షులు నిలమ్మ, రజియా బేగం, నాయకులు ఇప్ప శ్రీకాంత్ ,బైరబోయిన రమేష్, కూకట్ల రమేష్, జక్కుల నవీన్, భైరబోయిన అశోక్, ప్రశాంత్,పోగుల శ్రీనివాస్,క్రాంతి భరత్,నవీన్, సమ్మయ్య, రవితేజ, రమేష్ మరియు తహసీల్దార్ భావ్ సింగ్, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల కమిటీ ఎన్నిక ఏఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మ యుద్ధం..

ఏడిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి..

బిర్రు మహేందర్ మాదిగ రాష్ట్ర నాయకులు చాతల్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

కట్ల రాజశేఖర్ మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు







ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి :స్థానిక వరంగల్ జిల్లా కేంద్రం ప్రతాప్ నగర్ అంబేద్కర్ భవన్ లో వరంగల్ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సభధ్యక్షులుగా %మీూా% జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ గారు వ్యవహరించగ ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, %వీ౯ూా% రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ గారు హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ %వీ౯ూా% ఉద్యమ చరిత్రను వివరించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత %ూదీజణ% వర్గీకరణను భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం లోనే మొట్ట మొదటగా అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం %వీ౯ూా%,యువసేన వరంగల్ మండల కమిటీని నియమించడం జరిగింది. వరంగల్ మండల కమిటీఅధ్యక్షులుగా : కవ్వంపెల్లి దేవి ప్రసాద్ మాదిగ ,అధికార ప్రతినిధి:- మామునూరి అనిల్మాదిగజిప్రధాన కార్యదర్శి : గజ్జల నర్సయ్య మాదిగ ,ఉపాధ్యక్షులు : వసబోతుల శ్రీను మాదిగ , ప్రధాన కార్యదర్శి : గజ్జల నర్సయ్య మాదిగ ,కార్యదర్శి: 1)చిట్యాల రమేష్ మాదిగ 2) జన్ను కిరణ్ మాదిగప్రచార కార్యదర్శి: కవ్వంపెల్లి జీవన్ఎన్నిక కావడం జరిగింది మాదిగ యువసేన కమిటీఅధ్యక్షులు: బండ వినయ్ మాదిగఅధికార ప్రతినిధి: తప్పట్ల నవీన్ మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ...తూర్పు నియోజక వర్గ ఇన్చార్జి శేఖర్ మాదిగ,మైనార్టీ జిల్లా నాయకులు రహీమ్,మామిడాల అనిల్,కుమార్,రాజు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్తీ ఆబా భగవాన్ బీర్సా ముండా గారి 150 వ వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 15 :



గిరిజన గౌరవ దినోత్సవ సమరోహము కార్యక్రమానికి గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షుడు సూర్యం చౌహాన్ కు ఆహ్వానం మేరకు మెదక్ జిల్లా కలెక్టరేట్ డిటి డబ్ల్యూ ఆఫీస్ లో కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు గా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ రఘునందన్ రావు, అదనపు కలెక్టర్ నాగేష్ , డిటిడబ్ల్యూఓ నీలిమ, అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా, మరియు గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు మూడ్. సూర్యం చౌహాన్, మెదక్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గురుకుల, గిరిజన సంక్షేమ ఎస్టి హాస్టల్ వార్డెన్లు, స్టాపర్లు గిరిజన విద్యార్థిని విద్యార్థులు () డిటి డబ్ల్యూ స్టాపర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు . సూర్యం చౌహాన్ ముఖ్య అతిథులకు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి వారికి బిర్సా ముండా గారి 150 వజయంతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర్యం చౌహాన్ మాట్లాడుతూ మా గిరిజనుల గురుకుల పాఠశాలలో వారు పెట్టే అన్నంలో పురుగులు వచ్చి చేసే వంటలో నాణ్యత లేకపోవడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ వల్ల మొన్ననే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపుగా 42, 50 మంది పిల్లలకు ఫుడ్ పాయిజన్ వల్ల అవస్థలు పడ్డారు. ఇదే కాకుండా ఇలాంటి హాస్టల్లో దీని కంటే ముందు కేవలం గిరిజన హాస్టల్ లో చాలా సందర్భాల్లో ఇలా జరుగుతూనే ఉన్నాయి.కాబట్టి ఇలా జరగకుండా చూడాలని ముఖ్య అతిథులందరికీ గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్ విజ్ఞప్తి చేశారు.

# సామూహిక సత్యనారాయణ వ్రత మరియు

## దీపారాధన రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం

ప్రజా గొంతుక తేదీ 15 నవంబర్ డివిజన్ ప్రతినిధి





సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండహిందూ మత విశ్వాసాల ప్రకారం, కార్తీక మాసంలో హరి హర(విష్ణువు, శివయ్య)లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసంలో పవిత్ర నదీ స్నానం, దీపారాధాన, దీప దానాలకు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో చెరువులు, బావులు, కాలువల్లో భానుడి కిరణాల ప్రభావంతో నీటికి మరింత బలం పెరుగుతుందని పురాణాల్లో ప్రస్తావించబడింది. అందుకే కార్తీక మాసంలో పవిత్ర జలాన్ని 'హంసోదకం' అని అంటారు. ఇదిలా ఉండగా.. కార్తీక మాసంలో ఏర్పడే పౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, కార్తీక పౌర్ణమి రోజునే ఈశ్వరుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. అందుకే దీన్ని త్రిపురి పూర్ణిమ అని కూడా అంటారు. ఈ పవిత్రమైన రోజున నదిలో లేదా ప్రవహించే నీటిలో స్నానం చేయడం వల్ల సుఖసంతోషాలు లభిస్తాయని నమ్ముతారు. అయితే దేవరకొండ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా..కార్తీక దామోదరుని అనుగ్రహం కోసం దీపారాధన కార్యక్రమం మరియు సామూహిక సత్యనారాయణ వ్రత కార్యక్రమాలు జరిగాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం భజనలు అన్నదాన కార్యక్రమం జరిగింది.

# రింగుల జుట్టు సిన్నోడు డీజే రీమిక్స్ సాంగ్ ప్రోమో పోస్టర్ రిలీజ్

ప్రజా గొంతుక నవంబర్ 15 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా అనకొండ




పోస్టర్ను ఆవిష్కరించిన స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ముసిని యశ్వంత్ నేతస్నాపర్ మ్యూజిక్ ఛానల్ ను ఆదరించండి మరిన్ని పాటలు, స్టోరీస్ తో ముందుకొస్తాయూట్యూబ్ ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు దేవరకొండజగిత్యాల, కరీంనగర్ లోకేషన్లలో రెండు రోజులు పాట చిత్రీకరణముసిని యశ్వంత్ లక్ష్మణ్ సాయంత్రం దేవరకొండ లో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ముసిని యశ్వంత్ నేత రింగుల జుట్టు సిన్నోడు డీ జె వెర్షన్ పోస్టర్ ను రిలీజ్ చేశారు... ఈ సందర్భంగా ముసిని అంజిబాబు, యశ్వంత్ నేత లు మాట్లాడుతూ శుక్రవారం నవంబర్ 15 వ తేదీ ఉదయం రింగుల జుట్టు సిన్నోడు డిజె రీమిక్స్ సాంగ్ ప్రోమో యూట్యూబ్ లో అప్లోడ్ అవుతుందని ఈ పాట ను ప్రేక్షకులందరూ వీక్షించి, ఆదరించి విజయవంతం చేయాలని కోరారు అలాగే ఈ సంవత్సరం గత మార్చి నెలలో మా ఛానెల్ లోయూట్యూబ్ స్టార్ హీరోయిన్ లాస్య స్మైలీ, అంజిబాబు లు కలసి నటించి వచ్చిన రింగుల జుట్టు సిన్నోడు కాన్సెప్ట్ మెలోడీ పాటను వీక్షకులు ఎంతో ఆదరాభిమానాలతో ఆదరించి పాట ను విజయవంతం చేశారుఅదేవిధంగా ఈ నెల నవంబర్ మొదటి వారం లో జగిత్యాల, కరీంనగర్ పరిసర ప్రాంతాల లోకేషన్లలో రింగుల జుట్టు సిన్నోడు డీజే వర్షన్ పాటను రెండు రోజులు షూటింగ్ చేయడం జరిగిందని వివరాలు తెలియజేసారు .. ఈ పాట ను అంజిబాబు ఐడియాలజి కాన్సెప్ట్, అండ్ క్యాస్టింగ్ చేసి .. డీ జె పాటల స్పెషలిస్ట్ డీ జె లింగా మ్యూజిక్ మాయాజాలంతో, సింగర్ ప్రభ లిరిక్స్, న్యాలం మానస అద్దంకి శ్రీను సింగర్స్ లతో యూట్యూబ్ లో సెన్సేషనల్, ఫేమస్ కొరియోగ్రాఫర్ శేఖర్ వైరస్ (ఓ పిలగ వెంకటేష్ సాంగ్ కొరియోగ్రాఫర్ )కొరియోగ్రఫీలో తన డాన్స్ బృందం తో డైరెక్షన్ చేశారు. హరీష్ పటేల్ డిఓపి నేతృత్వంలో, రంగు అజయ్ డి ఐ కలర్ స్క్రీన్ ప్లే , మరియు జగిత్యాల కొమురవెల్లి చిరంజీవి ప్రొడక్షన్ మేనేజర్ గా ,దేవరకొండ జగన్ డాన్స్ మాస్టర్, చైతన్య కరాటే మాస్టర్ పర్యవేక్షణలో డీజే వర్షన్ పాటను రెండు రోజులు అత్యంత నూతన టెక్నాలజీలతో పాటను చిత్రీకరించారని, ఈ పాటలో హీరోయిన్ గా ఈటీవీ డి కంటెస్టెంట్ బిట్టు డాన్సర్, హీరోగా యూట్యూబ్ ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు లు కలసి చాలా అద్భుతంగా నటించారని ఈ సందర్భంగా తెలిపారు..అలాగే ఈ పాట కు సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ ముసిని యశ్వంత్ లక్ష్మణ్ నేత, హీరో అంజిబాబు, పులిపాటి ధనంజి, జగన్ మాస్టర్, ధర్మారపు దేవేందర్, రెడ్డి శివ, యాక్టర్ అమితేష్, కొప్పోలు నిరంజన్, పిట్టల యాదయ్య, నేనావత్ లక్ష్మణ్ ఎండీ రహీం తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కె.ఎస్ ప్రదీప్,వి.అజయ్.

ప్రజా గొంతుక నవంబర్ 15:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోగ్రెసివ్ యూత్ లీగ్,పి వై ఎల్ ముఖ్యుల సమావేశం శుక్రవారం నాడు కొత్తగూడెం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కె.ఎస్ ప్రదీప్ వాంకడోత్ అజయ్ పాల్గొని మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి అడ్డు అదుపూ లేకుండా,తారాస్థాయికి చేరిందని,కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. అయినా పాలకులకు ఏమి పట్టడం లేదన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.టెస్టుల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు.డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు.ఈ దోపిడీని అరికట్టేందుకు పి వై ఎల్,పి ఓ డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధారావత్ దేవా,కోర్సా రామకృష్ణ జిల్లా నాయకులు అర్జున్ రావు,గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణం కొరకు సహాయం

కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ తండ్రి పేరు బాల్ రామ్ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నగారి ధన్యవాదాలు తెలిపారు సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి గారు మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి చిట్టిల యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య జంగయ్య విజయ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట నవంబర్ 15



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని సెంటర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న), మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి,చిట్టిరెడ్డి జంగారెడ్డి,బాసని శాంత రవి, ప్రకాష్ రెడ్డి,చిందం రవి, మార్కండేయ,యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరిచిన పాముకు చుక్కలు చూపించిన ఘనుడు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సహజంగా పామును చూడగానే ఎవరైనా భయపడతారు. కానీ కరిచిన పామును చంపి తనతో పాటు ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించుకుంటున్న ఘటన కొత్తగూడెంలో చోటు చేసుకుంది. కొత్తగూడెం పట్టణానికి చెందిన రిటైర్డ్ కార్మికుడు జంగా ఓదెలు పెనుబల్లి సమీపంలో తన పొలంలో కూరగాయలు పండిస్తున్నాడు. పొలం పనులు చేసుకుంటున్న ఓదెలును అత్యంత విషపూరితమైన రక్తపింజర పాము కరిచింది. వెంటనే అప్రమత్తమైన ఓదెలు పాము వెంట పడ్డాడు.పక్కనే ఉన్న కర్ర తీసుకొని దాన్ని చంపేశాడు. పాలిథిన్ కవర్లో పామును వేసుకొని టు వీలర్ పై నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న తన ఇంటికి వచ్చి సింగరేణి ఆసుపత్రి పుస్తకాన్ని తీసుకొని నేరుగా ఆసుపత్రిలోని క్యాజువాలిటీ విభాగానికి వెళ్లి చికిత్స చేయించుకుంటున్నాడు. చనిపోయిన పాముని వెంట తీసుకొని ఆస్పత్రికి రావడంతో అక్కడున్న సిబ్బంది, వైద్యం కోసం వచ్చిన కార్మికులు వారి కుటుంబాలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ఓదేలు ధైర్యసాహసాలకి పలువురు ఆయన్ని అభినందించారు. సింగరేణి వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

## శ్రీ బుగులోని వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

ప్రజా గొంతుక ప్రతినిధి : రేగొండ నవంబర్ 15



భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని గుట్టపై కొలువుదీరిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని ఈరోజు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు దర్శనం చేసుకున్నారు.ముందుగా ఎమ్మెల్యే కు ఫెస్టివల్ కమిటీ చైర్మన్,ఎండోమెంట్ అధికారులు,అర్చకులు, కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు.అనంతరం మెట్ల మార్గంలో కొండపైకి నడుచుకుంటు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తితో కొలిచిన వారికి కొండంత అండగా,కోరుకున్న కోరికలను తీర్చే భక్తుల కొంగు బంగారం, చిన్న తిరుపతిగా పేరుగాంచిన తిరుమలగిరి బుగులోని వెంకటేశ్వర స్వామి వారని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు రోజులపాటు సాగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్, త్రాగునీటి వసతి,విద్యుత్ తదితర ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## దిశా కమిటీ మెంబర్గా జానకిరామ్ చౌహన్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ ఏఐసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహన్ ను చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దిశా కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జానకిరామ్ చౌహన్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కొరకు విడుదల చేసే నిధుల పట్ల ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమమైన మార్గంలో అందే విధంగా సరిచూసుకోవడానికి దిశా కమిటీ మెంబర్ గా నన్ను ఎన్నుకోవడం గర్వంగా ఉందని కొనియాడారు.పార్టీ అభివృద్ధిలో నా కొరకు అహర్నిశలు కృషి చేసి నాకు చేదోడు వాదోడుగా వెన్నంటూ ఉండి నాకు సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు,పరిగి అసెంబ్లీ ఇంచార్జి మారుతి కిరణ్ బూనేటి, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,మిట్ట పరమేశ్వర్ రెడ్డి, వెన్న ఈశ్వరప్ప కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ హాయంలో నాకు ఇంతటి గొప్ప కార్యక్రమంలో మెంబర్షిప్ గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో నాకు ఘనంగా సన్మానం చేసిన వారికి అభినందనలు తెలిపినారు. ఎల్లప్పుడూ పార్టీ మనుగడ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెప జిల్లా ముఖ్య నాయకులు,అధ్యక్షులు, కార్యదర్శులు, మండల శాఖ,గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కార్యకర్లు ఉన్నారు.

## శ్రీనివాస చారి 82 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మండల జేఏసీ కన్వీనర్ ఉద్యమాన్ని ఏకతాటిపై నడిపిన మాజీ డిప్యూటీ డి ఈ ఓ పెద్దసారుగా పిలవబడే డింగిరి శ్రీనివాసాచారి సార్ 82వ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక ట్యుటోరియల్ లో 94-95 క్లాస్మేట్స్ ఆధ్వర్యంలో డింగిరి శ్రీనివాసా చారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనమైన నివాళి అర్పించారు శ్రీనివాసచారి సారు విద్యార్థిని విద్యార్థులకు చేసినటువంటి సేవలను అందించినటువంటి జ్ఞాన సంపదను సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసుకుని స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో డింగిరి శ్రీనివాస్ చారి కుమారులు శేష పవన్ చారి , మరియు మంకాల యాదగిరి, శోధనపు ఉపేందర్, ప్రసాద్, ఈ దునూరి శివాజీ, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన శ్రీరాములు, జంగయ్యలను సన్మానించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కడ్తాల్ మండలంలోని అనుమాస్ పల్లి గ్రామానికి చెందిన సిల్వేరు శ్రీరాములు, కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గోరేటి జంగయ్యలు ఇటీవల డీఎస్సీలో టీచర్ ఉద్యోగం సంపాదించిన వారిని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాలతో సన్మానించారు. ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అంటే అంత ఈజీ కాదని దాని వెనకాల వారు పడిన శ్రమను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఫ్యామిలీలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఆ ఫ్యామిలీ మొత్తం అభివృద్ధి చెందినట్టేనని సూచించారు. కాబట్టి ఉద్యోగం సంపాదించిన వారికి మరొకసారి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లక్ష్మణాచారి వెంకటేష్ కర్ణాకర్ రాజు శ్రీనివాస్ అంజి మోతిలాల్ పాండు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



కార్తీక పౌర్ణమి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాల్లో కార్తీక దీపారాధన పెట్టారు గుర్రంపోడులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజ లునిర్వహించారు కొప్పోలు గ్రామంలోని శ్రీ పార్వతి బుగ్గ రామలింగేశ్వర దేవాలయంలో బ్రాహ్మణ పండితుడు అన్నపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు దేవాలయాల్లో పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు శివాలయంలోని శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ చేశారు

## భీమ లింగేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



వలిగొండ నవంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో గల భీమ లింగేశ్వర ఆలయం వద్ద కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా మంచినీటి సౌకర్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నోముల జంగారెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొన్న. ఆ గ్రామ మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ .వరికుప్పల మల్లేశం గిరిధర్ చారి కందగట్ల శంకరయ్య. గర్దాస్ నరసింహ భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సంగెం. లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి.

అలాగే అన్నదాన కార్యక్రమం వలిగొండ నవంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో భీమ లింగేశ్వర ఆలయం వద్ద.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆ గ్రామానికి చెందిన నోముల జంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెల్దుర్తి గిరిధరచారి. మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ భారతరాజు బాల్ నరసింహ. వరికుప్పల మల్లేశం కందుల తానేష్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడిన వోల్వో బస్సు

ప్రజా గొంతుక పెబ్బేరు



కరీంనగర్ జిల్లా దుర్సెడు గ్రామం నుంచి అల్లంపూర్ ఆలయానికి వెళ్తుండగా ఓల్వో బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 15 మం,ది గాయపడగా .. మిగతా వారు ప్రాణాలతో బయటపడిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు సమీపంలో 44వ నెంబరు జాతీయ రహదారిపై జరిగింది. ఓల్వో బస్సు అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలోని 15 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. వీరిని వెంటనే పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్సలు అందించారు. 5 మందిని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్న ప్రయాణికులంతా ఒకే గ్రామానికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 55మంది ప్రయాణికులున్నట్లు ప్రయాణికురాలు తెలిపారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రం...ఎలా చిక్కేను సాక్ష్యం




ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్

నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకం. నేరం జరిగిన వెంటనే సాక్ష్యాలు లభించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమంటూ తరచూ సమీక్షలు సమావేశాల్లో పోలీసు అధికారులు చెప్పేమాట ఇది. కానీ హుజూర్ నగర్ నియోజకవర్గంలో నిఘా కళ్లు మూసుకున్నాయి నిఘాపై నిర్లక్ష్యం చోటు చేసుకుంది. పలు కీలక కేసుల్లో ఆధారాలు జారిపోతున్నాయి నిర్వహణ కరవై మరమ్మతులకై నిఘా కెమెరాలు మూలకు చేరినయి.ఇటీవల నిత్యం రద్దీగా ఉండే హుజూర్ నగర్ పట్టణ నడిబొడ్డున యాదగిరి లక్ష్మీ నరసింహ పార్ బాయిల్డ్ రైస్ మిల్లుకు చెందిన 14.50 లక్షల బ్యాగ్ చోరీ కేసులో సీసీ ఫుటేజీ కోసం వెళ్లిన పోలీసులకు ఎక్కడా రోడ్లపై సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో చోరీ కేసులో ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదు. హుజూర్ నగర్ పట్టణంలోని వ్యాపారులు,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాల ఆర్థిక సాయంతో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ మూలనపడింది. ఈ కెమెరాలకు సంబంధించిన కంట్రోల్ రూం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్నా కెమెరాలు పని చేయకపోవడంతో ఉపయోగం లేకుండా పోయింది.హుజూర్ నగర్ ప్రధాన రహదారి వెంట దద్దనాల చెర్వు నుండి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు అన్ని జంక్షన్లలో పోలీసు శాఖ స్వయంగా ఏర్పాటు చేసిన దాదాపు 30 సీసీ కెమెరాలకు గాను ఏ ఒక్కటీ పని చేయడం లేదుసాంకేతిక సమస్యల వల్ల కావొచ్చు కేబుల్ వ్యవస్థ దెబ్బతిని కావొచ్చు వాటిని పర్యవేక్షించే వ్యవస్థ నిర్లక్ష్యం కావొచ్చు నియోజకవర్గ కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు, మరమ్మతుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా నేర పరిశోధన ఆధారాల సేకరణకు కూడా వీల్లేకుండా పోయింది ఓ వైపు కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించే పోలీస్ అధికారులు అందుబాటులో ఉన్నవాటి నిర్వహణను గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి.కొత్త బస్టాండ్,ఇందిరా చౌక్,పాతబస్టాండ్,లింగగిరి రోడ్డు,గాంధీ పార్క్, మఠంపల్లి చౌరస్తా వరకు అందుబాటులో ఉండి పూర్తిగా మూలన పడి ఉపయోగంలో లేని30 సీసీ కెమెరాలు సత్వరం మరమ్మతులు చేయకపోతే నేర పరిశోధనలో ఆటంకాలు తప్పవని సీసీ కెమెరాల నిర్వహణను పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని నిఘా వ్యవస్థను మళ్లీ గాడిన పెట్టే ప్రయత్నాలు చేయాలని పురవాసులు కోరుతున్నారు

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు మృతి..

ఆసుపత్రి వద్ద మృత శిశువుతో బంధువుల ఆందోళన... పోలీసులకు ఫిర్యాదు....

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ప్రసూతి వైద్యం కోసంహుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యానికి గర్భ శిశువు బలైంది.బాధితులు తెలిపిన కథనం ప్రకారం .. వివరాల్లోకి వెళితే.....కరీంనగర్ కు చెందిన కళ్లెం లక్ష్మి ప్రెగ్నెన్సీ డెలివరీ కోసం హుజురాబాద్ బుడిగ జంగ కాలనీలోని తన తల్లి గంధం రాజేశ్వరి వద్దకు వచ్చి, . ఇక్కడే ఉంటూ రెగ్యులర్ గా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటుంది. లక్ష్మికి గురువారం రోజున సాయంత్రం పురిటినొప్పులు రావడంతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే . వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యులు సమయానికి చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పుట్టిన ఆడ శిశువు మృతి చెందిందని బాధితురాలి బంధువులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాత్రి మృతి చెందిన శిశు మృతదేహంతో బాధితురాలు లక్ష్మీ భర్త కళ్లెం నాగరాజు, తల్లి రాజేశ్వరి, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. తమ పురిటి బిడ్డ మృతికి కారణమైన హుజరాబాద్ ప్రభుత్వ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు తల్లి రాజేశ్వరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## బట్టి కి తీరకలేదా? ఇష్టం లేదా?

శీలం నరసింహారావు సిపిఎం జిల్లా నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



మదిర పట్టణంలోని వంద పడకల హాస్పటల్ వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ధనం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన హాస్పటల్ ప్రారంభం కాకపోవడంతో నిరుపయోగంగా మారిందని దానిని వెంటనే ప్రారంభించాలని మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు వైరల్ జ్వరాలు ద్వారా విష జ్వరాల ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రైవేట్ హాస్పిటల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని కాబట్టి ప్రభుత్వ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ పరిస్థితి ఇంత ధైర్యంగా ఉండడం చాలా దారుణమని అన్నారు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యత ఏమిటి అని ప్రశ్నించారు మరోవైపు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు డాక్టర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం రోగులను తీవ్రమైన నిరాశకు గురి చేస్తుందని అన్నారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వసతులతో ల్యాబ్ ఏర్పాటు చేయాలని ప్రజలందరికీ ఉచితంగా రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు ఇతర పరీక్షల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ మండల కార్యదర్శి లు పడకండి మురళి మందా సైదులు ఓట్ల శంకర్రావు వడ్రానపు మధు పాపినేని రామ నరసయ్య తేలపాలు రాధాకృష్ణ గౌర రాజు ధనలక్ష్మి షేక్ ఉద్దండు సాహెబ్ కుక్క మోహన్ రావు బాజినేని వెంకట నరసయ్య దొంతి వీరాచారి పెంటి వెంకటరావు పల్లికంటి వెల్సన్ కరివేద గంగాధర్ అప్పన శ్రీను పుచ్చకాయల కిషోర్ శివయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.

పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.

పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్స్ రోడ్డున పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ లను వెంటనే విడుదల చేయాలని 100 మంది విద్యార్థులతో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది... ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,4 సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించడం లేదన్నారు.ఏడాదికి నాలుగు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వీరికి ఏడాదికి మూడు వేల కోట్లు అవసరమౌవుతాయి అని తెలిపారు.2019 నుంచి ఇప్పటివరకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. మొత్తంగా కలిపి రూ.8214.57 కోట్లు ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉన్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న కూడా ఇప్పటివరకు ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం%వ% ప్రభుత్వపు చేతగానితనానికి నిదర్శనమన్నారు.రాష్ట్రంలో 80శాతం మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తుంటే ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన విద్యా పూర్తయిన విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్స్ కొరకు కళాశాలలకు వెళితే కళాశాల యాజమాన్యం మీకు రావలసిన రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రానందువలన మీరు ఫీజు చెల్లించి మీ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని ఆంక్షలు పెట్టడంతో విద్యార్థులు %డ% తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారాన్నరు.ఇలాంటి సందర్భాలు విద్యార్థులకు ఎదురవ్వడం కారణంగా విద్యార్థులు సర్టిఫికెట్ తీసుకోలేక,తమ పై చదువులను కొనసాగించలేక రోజువారి కూలీలుగా,క్యాటరింగ్ బాయ్స్ గా తదితర పనుల కోసం వెళ్లాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సమస్యను స్పందించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిల మొత్తాన్ని విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును నిలబెట్టాలని పి.డి.ఎస్.యు గా డిమాండ్ చేశారు.లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు కాలేజీ విద్యార్థులు, మమత, సంధ్య, నవ్య, శైలజ, వనజ, శివ, సందీప్,మహేష్,నవీను,వినయ్, వేణు,సాయిరాం, ఉదయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేవలం ఒక వర్గం మెప్పుకోసం కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో పని చేస్తుంది- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ 1995 లో కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ యాక్ట్ తెచ్చి రాజ్యాంగానికే తూట్లు పొడిచింది - కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15 చిక్కిరి. శ్రీకాంత్

400 ఏళ్ల క్రితం ఔరంగజేబ్ ఇచ్చిన మాట- 40 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న గుట్టల బేగంపేట్ వాసులు





చేవెళ్ల పార్లమెంట్ శేర్లింగంపల్లి నియోజకవర్గం గుట్టల బేగంపేట్ లోని పల్లవి ఎన్క్లేవ్ వాసులు 400 ఏళ్ల క్రితం ఔరంగజేబు ఇచ్చిన మాట కారణంగా ఇప్పుడు అక్కడి వాసులు ఇబ్బంది పడుతున్నారని 1987లో 100 మందికి పైగా గుట్టల బేగంపేట్ లో స్థలం కొనుగోలు చేశారని అయితే మరుసటి ఏడాది నుండి ఆ స్థలం ఒక వర్గం వారు తమకి చెందుతుందని వక్ఫ్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసింది, దీంతో విషయం కోర్టుకు చేరింది కాగా ప్రతి న్యాయస్థానంలో కొనుగోలు చేసిన వారికే తీర్పు అనుగుణంగా వచ్చినప్పటికీ వక్ఫ్ బోర్డ్ మాత్రం ఇది ఔరంగజేబ్ ఇచ్చిన మాట ప్రకారం తమకే భూమి చెందుతుందని కోర్టును పదేపదే ఆశ్రయిస్తున్నారు దీంతో అక్కడున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్న ప్రదర్శన చేస్తూ గుట్టల బేగంపేట్ ప్రజలను ఇబ్బంది పెడితే తామంతా చత్రపతి శివాజీ మహారాజ్ లా వారందరికీ తోడుగా ఉంటామని తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిర్వహించినటువంటి ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలి... జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి జే.రంగా రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

నవంబర్ 30 లోపు విదేశీ విద్య ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి జే.రంగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా విదేశాలలో ఉన్న విజ్ఞత విద్యను అభ్యసించేందుకు ఐ.ఈ.ఎల్.టి.ఎస్ , జి.ఆర్.ఈ, టోఫెల్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడం కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తిగల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యా పత్రాల జిరాక్స్ కాపీలు ఆధార్ జిరాక్స్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో నవంబర్ 30 లోగా తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 040-23236112 ఫోన్ నెంబర్, ఈమెయిల్ %ఎఅతీవవ్షిశీతీఎంఎఎవ్షివశ్రీఖఅస్త్రుఅఖఏస్త్రమ్ఖఅశ్రీ.ఎశీఎ% కార్యాలయ వేళలో సంప్రదించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఇంటింటి సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు.ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంటింటి సర్వే, ఎలిగేడు మార్కెట్ యార్డు, ఇంటింటి సర్వే , దూళికట్ట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమశాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్, అదనపు డిఆర్డిఓ రవికుమార్,ఎంపీడీవో భాస్కర్ రావు, ఏఓ ఉమాపతి, ఏపీఎం సుధాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ అన్నలకు సేఫ్టీ మొకులను అందజేసిన ఎమ్మెల్యే దొంతి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా కాటమయ్య సేఫ్టీ మొక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు అనంతపురం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ్ అన్నలకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటుందని వారికి జరిగే ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ లోకులను రాష్ట్రవ్యాప్తంగా గౌడన్న లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ప్రమాదవశాత్తు తాటిపైనుండి జరిగినప్పుడు ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఆప్కారి సిఐ నరేష్ రెడ్డి మరియు బండారు వెంకటనారాయణ గౌడ్, బండారు రమేష్ గౌడ్ , వివిధ గ్రామాల నుండి వచ్చిన గీతా కార్మికులు పాల్గొన్నారు

# మహాసభల జయప్రదానికి తోడ్పాటును అందించండి..

జిల్లా వ్యాప్త ఇంటింటి సిపిఎంను జయప్రదం చేయండి.
ఎండి. జహంగీర్సిపిఎం జిల్లా కార్యదర్శి
వలిగొండ నవంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి.



డిసెంబర్ 15 నుండి 17 వరకు చౌటుప్పల్ లో జరగనున్న సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదానికి ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారుశుక్రవారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని 15వ తేదీన 10 వేలమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జిల్లా ఆవిర్భవించి ఎనిమిదేళ్లయిన అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న జిల్లాలో అనేకమంది చిన్న,సన్నకారు,మధ్యతరగతి రైతులు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని మరొకవైపు మూసి కాలుష్య జలాలతో పండిన పంటలకు ఆదరణ లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు, జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,గంధమల్ల రిజర్వాయర్ పనులు నత్తనడకలో సాగుతున్నాయన్నారు, సిపిఎం దశాబ్దాల పోరాట ఫలితంగా చిన్న నీటి వనరుల ఉన్న బునాది గాని, పిల్లాయిపల్లి కాలువలకు ఇటీవల కాలంలో నిధులు విడుదల చేశారని ప్రభుత్వం వెంటనే కాల్వల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు జిల్లాను పరిశ్రమల కాలుష్యం పట్టిపీడిస్తున్న, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో వారిని ఆదుకోవడంలో పాలకులు పాలకులు విఫలమయ్యారని విమర్శించారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రైతు బీమాను విడుదల చేయాలని మార్కెట్లలో నిలువ ఉన్న ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా మహాసభల్లో జిల్లా వ్యాప్త సమస్యలపై మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించి కార్యచరణను ప్రకటిస్తామన్నారు, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం 3వ మహాసభల జయప్రదానికి జిల్లా ప్రజలందరూ తమ ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ఆదరించాలని, అన్ని వర్గాల ప్రజలందరూ తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, నాయకులు దొడ్డి బిక్షపతి,వడ్డేమాన్ వెంకటయ్య,మారబోయిన నరసింహ,వేముల నాగరాజు, కొమ్మిడి సత్తిరెడ్డి,వడ్లకొండ శంకరయ్య,ఈర్ల రమేష్,మారబోయిన ముత్యాలు,వడ్డేమాన్ రవి, దయ్యాల నరసింహ,వరకాంతం పుల్లారెడ్డి, ఈర్ల కృష్ణయ్య,వేముల బాబు, సందుల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

మధిర పట్టణ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆత్కూరు గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ఫార్మరముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సెక్షన్ ఏ ఈ ఎస్. అనిల్ కుమార్ ఎస్ ఎల్ ఐ శ్యామ్ లైన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ లైన్ ఇన్స్పెక్టర్ రాజారత్నం జేఎల్ఎం బాబురావు మరియు ఈదర కొండలరావు రావుతో పాటు ఆత్కూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 11.11.2024 న నాగపూర్ నందు సివిల్ సప్లై కి సంబంధించిన కందిపప్పు లోడు వేసుకుని రాత్రి సుమారు 10 గంటలకు లారీ డ్రైవర్ రామిశెట్టి దుర్గారావు మరియు హెల్పర్( క్లీనర్) పిమల్లారెడ్డి నాగపూర్ నుండి బయలుదేరి మంచిర్యాల కరీంనగర్ వరంగల్ ఖమ్మం మీదుగా తేదీ. 12.11.2024 రాత్రి 7 గంటలకు వైరా చేరుకున్నారు. అక్కడి నుండి మధిర మీదగా కంచికచర్ల నుండి విజయవాడ వెళ్లాలని వారు వైరా నుండి వస్తుండగా వైరా దాటిన తర్వాత వారికి ముందు బండి పై వెళ్తున్న వ్యక్తిని మేము ఓవర్టేక్ చేసుకుని వస్తున్న క్రమంలోవారి బండికి కొలికపోగు సోమయ్య టూవీలర్ కు కొద్దిగా తగిలిందని అనిపించింది. తరువాత వారుకొలికపోగు సోమయ్య ని ఓవర్టెక్ చేసుకుని వచ్చేస్తుండగా కొలికపోగు సోమయ్య లారీని వెంబడిస్తూ పాలడుగు క్రాస్ రోడ్డు వద్ద లారీని ఆపి లారీ డ్రైవర్ సోమయ్య తో వాదన జరిగింది, అయినా లారీ డ్రైవర్ ఏమి పట్టించుకోకుండా మరల మధిర వైపువస్తుండగా మరల సోమయ్య లారీని వెంబడిస్తూ కృష్ణాపురం గ్రామం వద్దకు వచ్చేసరికిలారీని అడ్డగించి ఆపినాడు అప్పుడు లారీ డ్రైవర్ మరియు క్లీనర్ లారీని ఆపి క్రిందకు దిగి వచ్చి ఎందుకు మమ్ములను ఆపుచున్నావు అని సోమయ్యను అడుగగా లారీ డ్రైవర్ తో వివాదం జరుగగా లారీ క్లీనర్ ను సోమయ్య చేతులతో నెట్టినాడు. తర్వాత అక్కడికి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులు వచ్చి వాళ్లకు సర్ది చెప్పుటకు ప్రయత్నించి వారు కొద్ది దూరాం వెళ్ళిపోయినారు, అప్పుడు సోమయ్య తో లారీ డ్రైవర్ చాలా దూరం వెళ్ళాలి మాతో గొడవపడొద్దు వెళ్లిపోమని చెప్పిన వినలేదు తర్వాత లారీ డ్రైవర్ లారీ ఎక్కి స్టార్ట్ చేసినా కూడా సోమయ్య లారీ ముందు నుంచి కదల్లేదు ఎంత చెప్పినా వినడం లేదని లారీ క్లీనర్ తొక్కింకుకోని పోనీ అనగా డ్రైవరు లారీని అతని పైనుంచి ఎక్కించగా తల పగిలి శరీరం చిద్రం కావటం వలన లారీ డ్రైవర్ మరియు క్లీనర్ అతను చనిపోయి నాడు అనుకోని అక్కడి నుండి వెళ్ళిపోయి దెందుకూరు గ్రామం దాటిన తర్వాత మూలమలుపుయల్లమ్మ గుడి పక్కన గల దారిలో లారీని పెట్టి అక్కడి నుండి పారిపోయినారు, ఈరోజు అనగా 15.11.2024 ఉదయం 11:00 గంటల సమయంలోన లారీని తీసుకువెళదామని నందిగామ నుండి నేరస్తులు లారీ వద్దకు రాగా లారీ డ్రైవర్ మరియు లారీ క్లీనర్ ను మదిర మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్చేసినారు.

# బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పిన రేవంత్ సర్కార్

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 15



మహమ్మదాబాద్ రైతులు పండించిన వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని ప్రకటించి బోనస్ ఇవ్వకుండా బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సన్న రకానికి మాత్రమే బోనస్ అంటూ రైతులను మోసం చేశారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటనలలో తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ప్రతి రైతు పండించిన వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం రైతులకు తీరని అన్యాయం చేశారని, ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులకుఇచ్చిన హామీలకు పంగనామం పెట్టారని దుయ్య బట్టారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అని రేషన్ కార్డు లెక్కల తీసుకొని సగం మంది రైతులకు మాత్రమే మాపిచేసి చేతులు దులుపుకున్నారని మిగతా రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారురైతులు పండించిన అన్ని రకాల వరిధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని . లేనియెడల బి ఆర్ఎస్ పార్టీ తరఫునరైతుల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వెంటనే ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అలాగే వర్షాకాలం పంటలు అయిపోయిన ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని గారడి మాటలు చెప్పి రైతులందరినీ మోసం చేశారని రాబోవు రోజుల్లోప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

# మతోన్మాదాన్ని తమ రచనల ద్వారా ఎండగట్టండి

ఎర్ర జెండా గొప్పతనాన్ని, పోరాటాలను ప్రజలకు తెలియజేయండి
/యండి.జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాదా విధానాలను, మనువాద భావజాలాన్ని ఎదుర్కోవడానికి తన రచనలు ఉపయోగపడాలని , సిపిఎం ఎర్రజెండా చేస్తున్న ప్రజా ఉద్యమాలను ప్రజలకు తమ కళారూపాల ద్వారా తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబరు 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల జయప్రదం కోసం పాలకుల అవలంబిస్తున్న విధానాలను, ప్రజా పోరాటాలను, ప్రజా సమస్యలను కళారూపాల ద్వారా ప్రజలలోకి తీసుకుపోవడానికి రచయితల వర్క్ షాపు నిర్వహించినారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథులుగా ఎండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అనేక ప్రజా ఉద్యమాల నిర్వహించి రైతులకు వ్యవసాయ కూలీలకు కార్మికులకు అసంఘటిత కార్మికులకు అండగా నిలిచిందని అన్నారు. దేశంలో 10 సంవత్సరాల బిజెపి పాలనలో అన్ని వర్గాలపై అన్ని రకాలైన దాడులను పెంచిందని అన్నారు. ఒక దిక్కు ధరల పెరుగుదల, మరోవైపు మతోన్మాదం పేరు ప్రజలపై భారాలు మోపుతూ విభజన చేస్తూ ఈ దేశాన్ని అపల కుతలం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆట పాటల ద్వారా ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో ముందు పీఠాన ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నెటివరకు పాలకుల అవలంబిస్తున్న అన్ని విధానాలపై పాటలు ఆటలు, పల్లె సుద్దుల ద్వారా, వీధి నాటికల ద్వారా చైతన్యం చేస్తున్నామని రానున్న కాలంలో కూడా మా కళారూపాలను నూతన పద్ధతులలో రూపొందించి ప్రజలు ముందుకు తీసుకుపోతామని నరసింహ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యండి.పాష , బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనంగారి భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రముఖ రచయిత రాచకొండ రమేష్, రచయితలు బండి సత్తన్న, రత్నకుమార్, దుర్గేష్, ఉపేందర్, సిరిప లింగం, నాగభూషణం, పుల్లయ్య , హనుమంతు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలోని మంగోని చెరువులో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో 14,500 చేప పిల్లలు విడువడం జరిగిందని డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్,రామచంద్రయ్య, డైరెక్టర్ బసయ్య,అనంతయ్య, ఆనందం,జలీల్ బాయ్,ఘనాపూర్ శ్రీనివాస్,మత్స్య సహకారం సంఘం అధికారులు మునీందర్, వెంకన్న,లక్ష్మి,ఫీల్డ్ ఆఫీసర్ మహేష్,తో పాటు స్థానిక నాయకులు, సంఘం అధ్యక్షులు మొగులయ్య, మాజి సర్పంచ్ కృష్ణయ్య, నరసింహారెడ్డి,గ్రామ అధ్యక్షులు మొగులయ్య,యువ నాయకులు బుగ్గయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంఠమయ్య స్ఫూర్తితో కల్లుగీత వృత్తిని రక్షించుకుందాం

/కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




నాడు నరరూప రాక్షసుల నుండి తాటి వనాన్ని కాపాడి కల్లుగీత కార్మికుల వృత్తికి రక్షణ కల్పించిన కంఠమయ్య స్ఫూర్తితో నేడు తాటి ఈత వనాన్ని కాపాడుకోవాలని, వృత్తిలో ఉపాధి మెరుగుపరిచేందుకు ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అన్నారు. ఈరోజు చౌటుప్పల్ లో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురామాంబ కంఠమహేశ్వరుడి వివాహ మహోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా స్థానిక సంఘం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. వారితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ యం. కృష్ణ స్వామి, చౌటుప్పల్ మండల కార్యదర్శి అంతటి అశోక్, మారగోని అశోక్ గౌడ్, బత్తుల లక్ష్మయ్య, మారగోని శంకరయ్య, మారగోని వెంకటేష్, మారగోని శ్రీనివాస్, కొమ్మగొని శ్రీనివాస్, చికూరి ఈదయ్య , వలందాసు సతీష్ తదితరులు ఉన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, భూములకు ధరలు పెరగడంతో పట్టేదారులు తాటి ఈత చెట్లను విపరీతంగా తొలగిస్తున్నారు. చట్ట ప్రకారం తొలగించడానికి అనుమతి లేకున్నా ఇష్టానుసారంగా లక్షలాది చెట్లను ధ్వంసం చేస్తున్నారు. ఫలితంగా కల్లుగీత కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. చెట్ల పెంపకానికి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలనే 560 జీవో ఉన్నప్పటికి ఆచరణలో అమలు కావడం లేదు. ఈ జీవో అమలు చేయాలని, చెట్ల ధ్వంసం అరికట్టాలని కంఠమయ్య స్ఫూర్తితో ప్రకృతిని పరిరక్షించుకునేందుకు కల్లుగీత కార్మికులందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలో డ్రగ్ ఇండస్ట్రీల వలన వాతావరణం కాలుష్యమై కల్లుగీత కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉపాధి కల్పించాలని కోరారు. అభివందనములతోరాగిరి కృష్ణయ్య కేజీకేఎస్ అధ్యక్షులు ,యాదాద్రి భువనగిరి జిల్లా

# దొంగతనం కేసులో నేరస్తుల అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




గుర్రంపోడు మండలం లోని ఎరెడ్లగూడెం గ్రామం లో ఈనెల తొమ్మిదో తారీఖున వంటెద్దు రాంరెడ్డి ఇంటిలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పగటి పూట ఇంటి తాళాలను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో బ్యాగులో పెట్టిన నగదు 60, 000/- (అక్షరాల అరవై వేల రూపాయలు) మరియు బంగారు బ్రాస్ లెట్ సుమారు అర్ధతులం కలది కనపడలేదు అపహరించారని ఫిర్యాదు పై గుర్రంపోడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది. కేసు విచారణ లో భాగంగా కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ మరియు గుర్రంపోడు ఎస్సై మధు ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం పై నేరస్తుల గురించి గాలింపు జరుగుతున్న క్రమంలో ఈరోజు ఉదయం దేవరకొండ వైపు బస్సు లో వెళ్తున్నారు అన్న సమాచారంతో వెతుకుతుండగా అములూరు స్టేజి వద్ద బస్సుదిగి పారిపోతున్న వడ్డే గోపాల్ , వడ్డే రామాంజనేయులు నీ పట్టుకుని నేరస్తులను విచారించగా వారు ఎరెడ్లగూడెం గ్రామం లో చేసిన నేరంతో పాటు మూడు నెలల క్రితం ఆగస్టు లో నాంపల్లి మండలం లోని నేరెళ్ళ గ్రామం లో బంగారు పుస్తెల తాడు మరియు కొండమల్లేపల్లి గ్రామం లో కట్టెల మిల్లు వెనకాల ఇంటి లో దొంగిలించిన మాటీలు, దిద్దులు మరియు 50,000/- రూ' నగదు దొంగతనాలను కూడా ఒప్పుకున్నారు. జల్సా లకి అలవాటు పడి కష్టపడకుండా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలు చేస్తున్నట్టు ఒప్పుకున్నారు. వారి దగ్గర నుంచి ఎరెడ్లగూడెంలో దొంగతనం చేసినటువంటి బంగారు బ్రాస్ లెట్, 60,000/- రూపాయలని ఆములూరు బస్సు స్టేజి వద్ద రికవరీ చేసినాము. తర్వాత వారిలో మొదటి వ్యక్తి అయిన వడ్డె గోపాల్ కాటేదాన్ లో కిరాయికి ఉంటున్న ఇంటి వద్ద అతను ఒక్కడే దొంగతనం చేసి దాచిన కొండమల్లేపల్లి లో కట్టెల మిల్లు వెనకాల ఇంటి లో దొంగిలించిన బంగారు మాటీలు, దిద్దులు మరియు నాంపల్లి మండలం లోని నేరెళ్ళ గ్రామం లో దొంగిలించిన బంగారు పుస్తెల తాడు రికవరీ చేయడం జరిగినది. వారి ఇద్దరి నుండి సెల్ ఫోన్లను రికవరీ చేసినాము. మొత్తం రికవరీ చేసిన సొత్తు సుమారు మూడున్నర లక్షల రూపాయలు విలువ కలిగి ఉంటుంది. ఇట్టి దొంగతనాలను ఛేదించడంలో పనిచేసిన సిబ్బంది అయినటువంటి సిఐ ధనుంజయ , ఎస్ఐ మధు, హేమ నాయక్, భాస్కర్, కావలి నర్సింహా, పి సత్యనారాయణ లను ఎస్పి శరత్ చంద్ర పవార్,దేవరకొండ డిఎస్పి గిరిబాబు లు అభినందించినారు.

# పకడ్బందీగా సర్వే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





మెదక్ మండలం రాజ్ పల్లిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, కోమటూరులో ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు క్షుణ్ణంగా నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారములను తప్పు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత, ఉందన్నారు.ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు.సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారురైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు,మెదక్ మండలం కోమటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు,. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత జు పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు,అనంతరం మెదక్ పట్టణంలోని చాముండేశ్వరి రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ ను త్వరితగతిన చేయాలని, రైతులకు అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రైస్ మిల్ యజమాను లు రైతులకు సహకరించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో, కార్యదర్శి నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3 వ మహాసభలను జయప్రదం చేయండి... సిపిఎం కార్యదర్శిఎరవెల్లి ముత్యంరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




సీపీఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

ల సిపిఎం పార్టీ జిల్లా మహాసభల పోస్టర్ను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలు 2024 నవంబర్ 23,24 రెండు రోజులు పారిశ్రామిక ప్రాంతమైన ఎన్టీపీసీలో కాఎఎ సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరగనున్నాయని,ఈ సందర్భంగా మొదటి రోజు వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుంది. 2వ రోజు అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న జిల్లా నలు మూలల నుండి ప్రతినిధుల సభ ఉంటుంది. ఇందులో రాష్ట్ర, జిల్లా నాయకత్వం పాల్గొంటుంది. మహాసభలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుంది. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిపిఎం జిల్లా మహాసభల జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.గత 3 సంవత్సరాలుగా మన పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహించింది. గత ప్రభుత్వం పేదల ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే, ప్రభుత్వ భూములను గుర్తించి పేదలతో గుడిసెలు వేయించి గత 18 నెలలుగా భూపోరాటాన్ని నిర్వహిస్తున్నది. వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన సమ్మెలు, దీక్షలు, ధర్నాలు, ప్రదర్శనల్లో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొని, కార్మికవర్గానికి అండగా నిలిచింది. బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దుచేసి, కొత్త బొగ్గు బ్లాకులన్ని సింగరేణికే కేటాయించాలని, సింగరేణి పరిరక్షణ కోసం బస్సు యాత్ర చేసి కార్మికవర్గాన్ని, ప్రజలను చైతన్యం చేసింది. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల చారిత్రాత్మకమైన సమ్మెలు, పోరాటాలకు మద్దతు తెలిపింది. లాఠీ చార్జీ జరిగినప్పుడు యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఎన్టీపీసీ బంద్ లో కీలక పాత్ర పోషించింది. మన జిల్లాకు మంజూరైన 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ వెంటనే నిర్మించాలని, రామగుండం జెన్కోను విస్తరించాలని, జిల్లాలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆందోళనలు నిర్వహించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలకు ప్రజా రవాణా మెరుగుపరచాలని, జిల్లా కేంద్రంలోని ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు నిర్మించాలని, కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి వెంటనే పూర్తి చేయాలని పోరాడుతుంది.నిరంతరం ప్రజా సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి జ్యోతి, సీపెల్లి రవీందర్, పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లపల్లి అశోక్, నాయకులు మోదంపల్లి శ్రావణ్ సూరజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి తండాలను అష్టదిబ్బందం చేసి

# లంబాడిల భూములుగుంజుకునే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి సర్కార్

లంబాడీలపై అక్రమ కేసులను బనాయించి ఉగ్రవాదులపై ఏ విధంగా కేసులు పెడతారు గిరిజనులపై అలాంటి కేసులు పెడతారా ! పదరా మాజీ జడ్పీటీసీ మూడవత్ రాంబాబు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



గిరిజన లంబాడీలపై అక్రమ కేసులను బనాయించి ఉగ్రవాదులపై ఏ విధంగా కేసులు పెడతారు. గిరిజనులపై అలాంటి కేసులు పెడతారా అని పదరా మాజీ జడ్పీటీసీ మూడవత్ రాంబాబు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో దుద్యాలయం మండలం లగచర్ల గ్రామం, రోటిబండ తండా, పులిచెర్ల కుంట తండా, మైసమ్మ గడ్డ తండా, విధులకుంట తండా, గడ్డమీద తండా, హకీంపేట, పోలేపల్లి, ఈదులపల్లి తదితర గ్రామాల ప్రజల పై గత నాలుగైదు రోజులుగా అష్టదిగ్బంధంలో చేసి మా పచ్చని పొలాలలో కాలుష్య భూతాన్ని తీసుకోరావడానికి ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని తెలియజేశారు. లంబాడి భూములపై రాక్షస పాలకుల కన్ను పడింది. ఎట్టి పరిస్థితులనైనా మి భూములను వదలమని అవసరమైతే పండబెట్టి తొక్కైనా నీ భూములు తీసుకుంటాం అంటున్న తిరుపతి రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి సొంత అన్న తిరుపతిరెడ్డి ఏ హోదాలో మా లంబాడీల భూములు తీసుకొని ఫార్మా కంపెనీలకు ఇవ్వాలని చూస్తున్నారు. ఫార్మా కంపెనీలు ప్రైవేటు కంపెనీల.? లేదా ప్రభుత్వ సంబంధించిన కంపెనీల..? ప్రభుత్వ కంపెనీలు అయితే వందల ఎకరాలు ఉన్న పెద్దల భూములు కనిపిస్తే లేవా ఎకరా అరాయకరం మా లంబాడి భూములే మీకు కావాలా..? అక్కడ కొన్ని భూములు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎకరా అర ఎకరా లంబాడి గిరిజనులకు ఇచ్చిన భూములు అదే ఇందిరమ్మ రాజ్యంలో లంబాడి భూములను గుంజుకొని ఫార్మ కంపెనీల పేరు మీద వ్యాపారం చేయడమా, గత రాష్ట్ర ప్రభుత్వం యాచారం మండలంలో ముచ్చర్ల గ్రామం లో ఫార్మా సేజ్ పేరు మీద 14 వేల ఎకరాల భూములను సేకరించింది. అక్కడ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయకుండా ఆ భూములను ఏం చేశారు. ఏ పర్పస్ అయితే ఆ భూములను సేకరించారో ఆ పర్పస్ వాడాలి. లేదా తిరిగి ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలి మరి అక్కడ భూములను ఏం చేశారు. ప్రైవేటు కంపెనీలకైతే రాష్ట్రంలో ఇప్పటికే చాలా ఫార్మా కంపెనీలు వచ్చాయి. ప్రపంచంలోనే హైదరాబాద్ రాష్ట్రం ఫార్మా కంపెనీలకు పేరుగాంచింది. అలాంటి టైంలో ప్రైవేటు కంపెనీలు వారికి అవసరమైన భూములు ఆ కంపెనీలు కొనుక్కో లేవా,మధ్యలో ప్రభుత్వం బ్రోకరిజం ఎందుకు పేద రైతుల భూములు గుంజుకొని ఫార్మ కంపెనీలకు అప్పజెప్పే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. అక్కడి రైతులకు సంబంధించిన అభిప్రాయం తెలుసుకోకుండా వారి అభిప్రాయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వివరిస్తున్న తీరును బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తున్నది, లంబాడీలు అంటే గిట్టని తిరుపతిరెడ్డికి లంబాడి భూములపై కన్ను వేసి ఆ ప్రాంతంలో తన చుట్టాలకు సంబంధించిన ఫార్మా కంపెనీలను పెట్టిమా లంబాడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. లగచర్ల రైతులను అరెస్టు చేసి కొంతమందిని 40 మందికి పైగా గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ వారిని ఏడిపించుకుని పోయి లంబాడి తండాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన లంబాడి నాయకులను ఒకరిని కూడా విడిపించుకోకపోవడం ఇది చూస్తే రాష్ట్ర ముఖ్యమంత్రికి లంబాడి పైన ఎంత కక్ష కట్టినట్టు అనిపిస్తున్నది, ఇదేనా ప్రజా పాలన.? ఇదేనా రైతు పాలన.! ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా..!! లేదా అనిపించే విధంగా తండాల చుట్టూ అర్ధరాత్రి చీకట్లో కూడా పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేస్తూ గత వారం రోజులుగా లంబాడి తండాలు అష్టదిగ్బంధనం చేసి పార్టీల పేరు మీద అసలు విషయాన్ని పక్కదారి పట్టించి చుట్టుపక్కల కిలోమీటర్ల దూరంలో పోలీసులతో రోడ్లన్నీ బ్లాక్ చేసి ఈ లంబాడి రైతుల భూములను గుంజుకొని ఫార్మ కంపెనీలకు ఇచ్చి కోట్ల రూపాయలు గడచాలని రాష్ట్ర ప్రభుత్వము అక్కడ ఉన్న తిరుపతిరెడ్డి, అతని అనుచరులు చేస్తున్న ప్రయత్నంగా మనకు కనిపిస్తున్నది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని మా లంబాడీల జోలికి రావద్దని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నది. మా ప్రజలతో చెలగాటం ఆడొద్దని ఇప్పుడిప్పుడే వలసలు పోయి మళ్లీ తండాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాం, భూమిని నమ్ముకుని జీవిస్తున్నాం భూమి మా ప్రాణంగా భూమి మాకు బతుకుదెరువుగా మేము జీవిస్తున్నాం, కానీ అన్యాయంగా అక్రమంగా దాడులు చేశారని నెపంతో మమ్ములను జైల్లో పెట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మా భూములను గుంజుకోవాలని ప్రయత్నం ఏదైతే ఉందో అది మంచి పద్ధతి కాదని, అరెస్టు చేసిన లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని వారి పైన పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని అదే విధంగా ఆ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని లంబాడీల భూముల జోలికి వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి అయన డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని అక్కడి లంబాడి ప్రజలు ఎవరైతే జైళ్ళ పాలు ఇచ్చారు. అదే విధంగా ఆ ప్రాంత లంబాడి తండాలకు ప్రజలకు మద్దతుగా వారి పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని అయన హెచ్చరించారు. లంబాడి ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# మహిళా ఆటో డ్రైవర్ కుమారి ని సన్మానించిన టీ ఆటో జేఏసీ



రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రామగుండం 8వ కాలనీకి చెందిన కుమారి అనే మహిళ ఆటో నడుపుకుంటూ గత కొన్ని సంవత్సరాలుగా తన కుటుంబాన్ని పోషించుకుంటుంది. రాత్రనకా, పగలనకా ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆమె ధైర్యాన్ని చూసి మెచ్చుకొని తెలంగాణ ఆటో జేఏసీ రాష్ట్ర నాయకత్వం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్ కార్యక్రమం వల్ల నేను ఉపాధిని కోల్పోయానని కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో కూరగాయలు అమ్ముకుంటున్నానని తన బాధను వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాశిపేట రాజయ్య, రామగుండం మున్సిపల్ ఏరియా అధ్యక్షులు అంబాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపీసీసి ఆధ్వర్యంలో న్యాయవాదుల వ్యాసరచన పోటీలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ న్యాయ విభాగం చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదుల కోసం ఈ నెల 20న వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు టిపిసిసి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ యం.వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి వ్యాస రచన పోటీల పోస్టర్ ను ఆవిష్కరించారు. "ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రాజ్యాంగం ఆవశ్యకత" అనే అంశం పై నిర్వహించే వ్యాస రచన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని, రాజ్యాంగ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో టీపీసీసీ న్యాయ విభాగం ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, న్యాయవాదులు నేరెళ్ళ శంకరయ్య, ఆవుల శివ కృష్ణ, భాను, అంబాల రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసి వసతి గృహ విద్యార్థులకు క్రీడలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



రాష్ట్ర కమిషనర్ బిసి వెల్ఫేర్ ఆదేశానుసారం జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నాగర్ కర్నూల్ జిల్లాలోని 28 వసతి గృహాల విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. సహాయ వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీరామ్ పర్యవేక్షణలో క్రీడా పోటీలు జరిగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ 100 మీటర్ల పరుగు పందాల పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, వసతి గృహాల అధికారులు, సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గుంపుల యువతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన ఉరగొండ సదయ్య సునీత దంపతుల కూతురు అనూష గ్రూప్-4 ఫలితాలలో ప్రతిభ చాటి ఉద్యోగం సాధించింది. తండ్రి వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్నత చదువులు చదివింది. గ్రూప్-4 ఉద్యోగాలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది.అనుషకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గురు నానక్ జయంతి వేడుక లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :



దేశాయిపేట రోడ్ %ఖ=% గార్డెన్ లో నిర్వహించిన ఆధ్యాత్మిక గురువు, సిక్కు మత స్థాపకుడు గురు నానక్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు. అనంతరం సిక్కు మత పెద్దలు సిక్కు మత సంప్రదాయ ప్రకారం కొండా మురళీధర్ రావు గారికి తలపాగ కట్టి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిక్కు మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు 41 వ డివిజన్ ముఖ్య కార్యకర్త కలకోట్ల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

## దాతలు అందిస్తున్న సంకల్పబలంతోనే శ్రీ బగలాముఖి ఆలయ అభివృద్ధి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 15:



మెదక్ జిల్లా. దాతలు వస్తు, ధన రూపంలో అందిస్తున్న సంకల్పబలం తోనే శివంపేట మండల కేంద్రంలోని శ్రీ బగలాముఖి శక్తిపీఠ ఆలయం దినదిన అభివృద్ధి చెందుతున్న వేద పండితులు శ్రీ బగలాముఖి ఉపాసకులు, ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ,ఆలయ స్థలదాత పబ్బ రమేష్ గుప్తా పేర్కొన్నారు. శివంపేట గ్రామానికి చెందిన ఉదండాపురం రాజమణి సత్య గౌడ్, శంకర్ గౌడ్ ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివంపేటలో నిర్మించిన శ్రీ బగలాముఖి మహా ద్వారాలను ప్రారంభించారు. ఉదండాపురం పద్మ,అశ్విని, రాజేశ్వర్ గౌడ్ లు వారి స్వంత డబ్బులు 10 లక్షల వ్యయంతో మహాద్వారా లను నిర్మించారు.

## బస్ సర్వీస్ నిలుపుదలపై విజ్ఞప్తితో మళ్లీ పునరుద్ధరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 15 :




సికింద్రాబాద్ నుండి గోమారం మీదుగా నర్సాపూర్ వెళ్లే బస్సు ప్రయాణికుల ఆదరణ లేక గత మూడు రోజులుగా నిలిపివేశారు. సమస్యను గుర్తించిన యువకుడు శ్రీకాంత్ డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన డిఎం బస్సును మళ్లీ ప్రారంభించారు. బస్ పునర్ ప్రారంభించడంపై గోమారం, పెద్ద గొట్టుముక్కల, చెన్నాపూర్,చిన్న గొట్టుముక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత





పరమ శివునికి పవిత్రమైనది కార్తీకమాసం పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గురుపౌర్ణమి సందర్భంగా బండవెల్లికిచర్ల గ్రామం ఏకశిల పర్వతం అయినా పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని గిరి ప్రదక్షణలో కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ,ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసం ను పురస్కరించుకొని గురు పౌర్ణమి సందర్భంగా లక్ష డిపోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం గర్వాంగా ఉందని అన్నారు.అదేవిధంగా గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామి వారికి శ్రీ రామలింగేశ్వర స్వామికి ఉదయం అభిషేకం చేయడం జరిగింది.అనంతరం సాయంత్రం నిర్వహించిన గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంగ్య నాయక్, జెట్టిగల వెంకటేష్,చాపలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజల జీవితాలలో వెలుగులు నిండాలి



/ఉజ్జిని మంజుల ట్రినిటి హై స్కూల్ ప్రిన్సిపల్ కం డైరెక్టర్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో శుక్రవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం జరిపారు ఈ సందర్భంగా ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం జరపడం ఎంతో ఆనందంగా ఉన్నది అన్నారు మరియు ప్రజల జీవితాలలో కూడా వెలుగులు నిండాలని అన్నారు స్కూల్లో వివిధ రకాల పూలతో అలంకరణ చేసి దీపాలను వెలిగించారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కె వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అకౌంటెంట్ గా గంజి శ్రీనాథ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామానికి చెందిన గంజి శ్రీనాథ్ గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అకౌంటెంట్ ఉద్యోగం సాధించారు. భువనగిరి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు జంగయ్య పుష్ప సంతోషం వ్యక్తం చేశారు గ్రామస్తులు తోటి స్నేహితులు అభినందనలు తెలిపారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరి నదిలో భక్తులు సందడి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనది గా భావిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి, హారులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్ని మాసాల్లోను కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగినది అని వేదాలు, పురాణాలు చెబుతు న్నాయి. ఈ మాసంలో ఎక్కువగా శివునికి, విష్ణువుకి పూజలు చేస్తారు. ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం అందుకే ఎక్కడ చూసినా గాని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరి నదికి భక్తులు పోటెత్తారు పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలోని గోదావరి నది తీరాన ఉదయం నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరిలో కార్తీక దీపాల ను వదిలారు. పెద్ద ఎత్తున భక్తులు రావడంతో గోదావరి నది కిక్కిరిసి పోయింది.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గూడెం యువకుడు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన యువకుడు వీరముష్టి రమేష్ గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రమేష్ 3 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. మొదటగా పంచాయతీ కార్యదర్శిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం రాతుపెల్లి జెపిఎస్ గా ఉద్యోగంలో చేరారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు గ్రూప్ 4 రావడం తో కుటుంబీకులు, మరియు మాజీ సర్పంచ్ ఎల్లస్వామి, గ్రామస్తులు. రమేష్ కి అభినందనలు తెలిపారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా

## పొత్కపల్లి ఆలయంలో భక్తుల సందడి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం లోని పోత్కపల్లి గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భవాని సహిత శ్రీ మహా లింగేశ్వర స్వామి మరియు రాజగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాదాలు ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చే ప్రారంబించడం జరుగుతుందని దేవాలయం కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమం దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి మరియు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుందనీ తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్ లోతేది 16-11-2024 శనివారం రోజు నుండి 12/01/2025 ఆదివారం రోజు వరకు అయ్యప్ప మాలధారణ వేసిన భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్ లో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించబడును. అన్నప్రసాద కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు అందరూ తప్పకుండా పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహం పొందగలరనీ దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు తెలియజేశారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు ముందడుగు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, వరంగల్లో అంతర్జాతీయ స్థాయి రన్వేతో పెద్ద విమానాశ్రయాన్ని నిర్మించేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. ఆ పనులు ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రంలో మూడో విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియను కూడా కొలిక్కి తేవటానికి చర్యలు ప్రారంభించాయి. హైదరాబాద్, వరంగల్ విమానాశ్రయాల తర్వాత మూడో విమానాశ్రయాన్ని కొత్తగూడెంలో నిర్మించాలని నిర్ణయించాయి. ఇది కూడా రాష్ట్రంలో కీలక విమానాశ్రయంగా మారుతుందని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, దాన్ని వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖను కోరింది. ఆ శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో వరంగల్ తరహాలో దీన్ని కూడావేయి ఎకరాల్లో నిర్మించేందుకు ప్రాథమిక కసరత్తు మొదలైంది. పది రోజుల్లో సర్వేకు ఏఏఐ బృందం విమానాశ్రయం కోసం గుర్తించిన ప్రాంతానికి సంబంధించి గత పదేళ్ల వాతావరణ (మెటియోరాలాజికల్) నివేదికలు, విండ్ రోజ్ దయాగ్రామ్ తదితర వివరాలను ఏఏఐకి అధికారులు సమర్పించారు. విమానాశ్రయ నిర్మాణానికి ఈ భూమి యోగ్యమైందో కాదో తేల్చేందుకు మరో పదిరోజుల్లో ఏఏఐ సాంకేతిక బృందం ప్రీ ఫీజిబిలిటీ స్టడీ చేయబోతోంది.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన...

## వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :






ఓదెల మండలం లోని ఓదెల లంబాడి తండా కోలనూరు హరిపురం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లు కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు చేయాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కొనుగోళ్లు కేంద్రాల్లో అందుబాటు లో ఉంటూ రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. రైతు సోదరులు ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోళ్లు కేంద్రాల్లో ధాన్యం తీసుకురావాలని కోరారు. తూకం వేసిన 48 గం. లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వ మద్దతు ధర రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ లు సెంటర్ ఇన్చార్జి లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గ మాత ని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ మెంచు నాగేష్.

ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట)





మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్, ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఈవో చంద్రశేఖర్, శాల్వాతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు వీరి వెంట పోలీస్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గ భవాని మాతాని

## దర్శించుకున్న ఎస్పీ దంపతులు.

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)





కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రోజున మెదక్ జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి దంపతులు, ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వీరి వెంట పోలీస్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు

ప్రజాగొంతుక, చౌడాపూర్:



శుక్రవారం రోజున చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, మరికల్, కన్మన్ కాల్వ, కొత్తపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కులకచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు. అలాగే రైతులు తమ యొక్క వడ్లను ఎండబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరి సన్న వడ్లను క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు దామోదర్ రెడ్డి, నరసింహ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాము, సలీమ్, రాజేందర్ రెడ్డి, చాకల్ పల్లి శేఖర్, నీల్య నాయక్, రమేష్, కదర్, రాములు, శ్రీకాంత్, నరేందర్, మన్యం, నర్సింలు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయంలో


## ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు



ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున నుంచే కుటుంబ సమేతంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి భక్తి ప్రాశస్త్యాన్ని చాటుకున్నారని స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ శుక్రవారం తెలిపారు. ఉసిరికాయలతో, మట్టి, బియ్యం పిండి ప్రమిదలతో కుటుంబ సమేతంగా వచ్చి దీపాలు వెలిగించారని చెప్పారు. హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమఃశివాయ అంటూ శివనామ స్మరణతో దేవాలయం భక్తులతో పోటెత్తి మారుమోగింది. ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కావడంతో భక్తుల అత్యంత నిష్టతతో ఉంటూ శివుడిని తలుచుకుంటూ దీపాలు వెలిగిస్తూ, అభిషేకాలు, పూజలు చేస్తే శివుని అనుగ్రహం లభించి, పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్ పాల్గొన్నారు

# ఈతచెట్టు మీది నుండి జారిపడ్డ గీత కార్మికుడికి కాయాలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం లోని జీలకుంట గ్రామానికి చెందిన చెర్లపల్లి మల్లన్న గౌడ్ గత వారం గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా శనివారం రోజున సాయంత్రం ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోగా గాయాలు అయ్యాయని వెంటనే అతని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అమీర్పేట గ్రామంలో కులగనన సర్వేకు మంచి ఆదరణ

ప్రజల్లో మంచి స్పందన వస్తుందని రాత్రి వేళల్లో కూడా విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో కులగన సర్వే నిర్వహిస్తున్న స్కూల్ టీచర్ మహేష్ ప్రజల్లో మంచి స్పందన వస్తుందని చీకటి అయినప్పటికీ కూడా ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుంది ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రాజేందర్

# కేటీఆర్? రాజకీయ క్రీడను తెలంగాణ సమాజం సహించదు

## కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కేటీఆర్ ఆడుతున్న రాకీయ క్రీడను తెలంగాణ సమాజం సహించబోదని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్? ఆడుతున్న రాజకీయ క్రీడను తెలంగాణ సమాజం సహించబోదని అన్నారు. లగచర్లలో జరిగిన దాడిలో మొదటి ముద్దాయి కేటీఆర్? అని, చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో నికృష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని, అధికారం పోయిందనే అక్కసుతో ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా కుట్ర పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేశారని ఆరోపించారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేళ్లు రాష్టంలో అప్రకటిత ఎమర్జెన్సీని బీఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో అయినా మాట్లాడారా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్?ను నమ్మడం లేదని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాలలో వెలుగులు నింపడానికి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్?లో భూ సేకరణ జరుపుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్?ని తీసుకురావడం ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. తెలంగాణకు పరిశ్రమలు వస్తే ప్రభుత్వానికి, కాంగ్రెస్? పార్టీకి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని వారు ఆరోపించారు.

# గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు

## భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: నవంబర్:15ఆదివాసుల అస్తిత్వం, జీవన స్థితిగతుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు, గిరిజన శక్తిని ఏకీకరణ చేసి బ్రిటిష్ అకృత్యాలకు వ్యతిరేకంగా మహా ఉద్యమాన్ని నడిపిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ భగవాన్ బిర్సా ముండాజయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్ టి మోర్చా ఆధ్వర్యంలో ఆ మహనీయునిని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు ఎక్స్ ఎమ్మెల్యే శ్రీ ఎండల లక్ష్మీనారాయణ ,ఎస్ టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ కిషన్ మోర్చా జాతీయ కార్యదర్శి శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ మరియుబిజెపి రాష్ట్ర ఎస్ టీ మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ పాల్గొన్నారు

## పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులలో మరియు పాన్ షాపులలో ఎస్సై జి అశోక్ రెడ్డి అకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,, గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు క్రిమినల్స్ గా తయారయ్యే అవకాశం ఉంటుందని, పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి వినియోగించే వారి సమాచారం అందిస్తే, వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని మార్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. గంజాయిని విక్రయిస్తూ సొసైటీకి ఎఫెక్ట్ చేసే వారిపై నాన్ బేయిలేబుల్ కేసులు నమోదు చేసి, పనిష్మెంట్ ఇప్పిస్తామని హెచ్చరించారు. ఎస్సై తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్స్ కు అలవాటు పడి విద్యార్థులు జీవితాన్ని పాడు చేసుకోవద్దు...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :మార్కెట్లోకి గంజాయి చాక్లెట్స్ వచ్చాయని, వాటికి అలవాటు పడి విద్యార్థులు వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కిరాణా షాపులలొ గంజాయి చాక్లెట్ లు అమ్ముతున్నారనె సమాచారం మేరకు ధర్మారం మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులలొ ఎస్సై శీలం లక్ష్మణ్ సిబ్బంది తొ కలిసి అకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు క్రిమినల్స్ గా తయారయ్యే అవకాశం ఉంటుందని, పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి వినియోగించే వారి సమాచారం అందిస్తే, వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని మార్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. గంజాయిని విక్రయిస్తూ సొసైటీకి ఎఫెక్ట్ చేసే వారిపై నాన్ బేయిలేబుల్ కేసులు నమోదు చేసి, పనిష్మెంట్ ఇప్పిస్తామని హెచ్చరించారు.

## మరో అరుదైన అవార్డు దక్కించుకున్న శ్రీవేద యూనివర్స్ ది స్కూల్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లోని శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది.ఉత్తమ విద్యా నాయకురాలిగా అవార్డు అందుకున్న డైరెక్టర్ డాక్టర్ అర్చనా రాయ్.వైజాగ్ లో ఘనంగా 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్లవ్యవస్థాపకుడు, చైర్మన్శ్రీవేద యూనివర్స్ ది స్కూల్2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ కు దక్కడం అభినందనీయం అని శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం విశాఖపట్నం లో నిర్వహించిన 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024 కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ శివారులో గల శ్రీ వేద యూనివర్స్ ది స్కూల్ కు అరుదైన అవార్డు దక్కింది.ఈ సందర్భంగా అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాలబి అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ , ఉత్తమ విద్యా నాయకురాలు అవార్డు పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అర్చనా రాయ్‌కు లభించాయని చైర్మన్ ఆనందంగా వెల్లడించారు.లింక్డిన్ సంస్థతో పార్ట్నర్‌గా ఉన్న ఆర్డర్‌కామ్ మీడియా సంస్థ నిర్వహించినలింక్డిన్ ప్రెజెంట్స్ 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024కార్యక్రమాన్ని విశాఖపట్నంలోని ది ఫెయిర్‌ఫీల్డ్ బై మెరియట్ లో ఈ అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు. మా పాఠశాల శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను “అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాల” పురస్కారాన్ని అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల తెలిపారు .